# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 16 అక్టోబర్ 2025




## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రేమ్ చంద్

**మిర్యాలగూడ అక్టోబర్ 15 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ప్రేమ్ చంద్ మంగళవారం హుజూర్నగర్ లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-14 కబడ్డీ ఆడి రాష్ట్రస్థాయి కు ఎంపికై ఈనెల16,17,18 తేదీలలో పటాన్ చెరువు హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయిలకు కబడ్డీ క్రీడాకు ఆడుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ తెలిపారు. ఈరోజు విద్యార్థికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో ప్రావీణ్యము పొందాలని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయిని వినోద, ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్,ఉపేందర్, ముంతాజ్ బేగం,సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి,వినోద,కాంతయ్య, జానయ్య, జంగయ్య,స్వామి, లక్ష్మయ్య, మీనా, భవాని, రేణుక,నస్రీన్, సీమ,పేరయ్య, తనూజ తదితరులు పాల్గొన్నారు

## 19న స్కాలర్ షిప్ టెస్ట్

**కోదాడ, అక్టోబర్ 15 (నినాదం):** కోదాడ పట్టణానికి చెందిన శ్రీనిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 19వ తేదీ ఆదివారం స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు వద్దే రాజేష్ చౌదరి, మనోహర్ రెడ్డి, వేణుగోపాల్ రావు, మైనం రామయ్య లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులలో దాగి వున్న ప్రతిభ ను గుర్తించేందుకు ఈ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ క్యాంపస్ లో ఈ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ టెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు వారు తెలిపారు. స్కాలర్ షిప్ టెస్ట్ పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు మరిన్ని వివరాల కోసం 9515600346 9515600348, 8500353179 నంబర్లలో సంప్రదించి తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**మహాదేవపూర్ అక్టోబర్ 15, (నినాదం):** భారతదేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి భారతదేశంలో అత్యుత్తమమైన రాష్ట్రపతి పదవిని అధిరోహించిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని అన్నారు. విద్యావేత్తగా శాస్త్రవేత్తగా అనేక రంగాల్లో భారతదేశానికి సేవలందించిన ఆయన ఈ దేశానికి విద్యార్థులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సమ్మయ్య, సదాశివ్, గని, సంధ్య, సదానందం, మహేష్, ప్రకాష్, మహేందర్, సనత్, శ్వేత, రమాదేవి తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పోస్టర్ ఆవిష్కరణ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడుగా విధులు నిర్వహిస్తున్న వాగ్గేయ కారుడు మైస ఎర్రన్న ఈ నెల 26న హన్మకొండ కాళోజి కళాక్షేత్రంలో 40 మందిపైగా రచయితలకు సంబంధించిన 150 గేయాలను సాహిత్యం చూడకుండా ఏకధాటిగా వేదికపై ఆలపించనున్న కార్యక్రమ పోస్టర్ను జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోపోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రజలకు పరిచయం చేసే విశిష్ట కార్యక్రమంగా ఇది నిలుస్తుందని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ సంగీత కార్యక్రమాన్ని వీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు స్వప్, రవి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.




## తేజస్ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు

**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** తేజస్ జూనియర్ కళాశాలలో 69వ ఎస్జిఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగినా జిల్లా స్థాయి ఖో ఖో పోటిల్లో అండర్ 14 బాలికల విభాగంలో మొదటి స్థానం లో తిమ్మాపూర్ మండలం, రెండవ స్థానంలో గంగాధర మండలం జట్లు గెలుపు పొందాయి. ఖో ఖో అండర్ 14 బాలుర విభాగం లో మొదటి స్థానంలో కరీంనగర్ రూలర్, రెండవ స్థానంలో కొత్తపల్లి జట్లు నిలిచాయి. ఇందులో జిల్లా ఎస్జిఎఫ్ ప్రధాన కార్యదర్శి బి వేణుగోపాల్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు బాబు శ్రీనివాస్ , అంతటి శంకరయ్య, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘ రెఫరీస్ బోర్డ్ కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు. ఇందులో గెలిచినా విజేతలకు తేజస్ జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు జోనల్ స్థాయి కి ఎంపికైన విజేతలకు క్రీడా దుస్తులు, పారితోషికం అందించడం జరిగింది.

## బహుముఖ విస్తరణతోనే

# సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్

### వంద మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలు సాధనపై మేథోమథనం

### సింగరేణి సుస్థిర భవిష్యత్‌కు విశ్రాంత ఉన్నతాధికారులు విలువైన సూచనలు

### హాజరైన సంస్థ సీఎండీ, డైరెక్టర్లు

### సంస్థ చరిత్రలో తొలిసారిగా విన్నూత్న కార్యక్రమం






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబరు15(నినాదం)** సింగరేణి ఉజ్వల భవిష్యత్, రానున్న రోజుల్లో సంస్థ ఉన్నతికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక కార్యక్రమాలపై ఇప్పటి వరకు యూనియన్లు, ఉద్యోగులు, అధికారుల నుంచి విలువైన సూచనలు స్వీకరించిన యాజమాన్యం.. ఇప్పుడు విశ్రాంత ఉన్నతాధికారులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించింది. సింగరేణి భవిష్యత్ ప్రణాళికల్లో అనుభవజ్ఞులైన విశ్రాంత ఉన్నతాధికారుల సూచనలను స్వీకరిస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి.

సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా పయనించటానికి భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సిపిపి, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్లతో సింగరేణి సంస్థ డైరక్టర్లు, పదవీవిరమణ పొందిన డైరక్టర్లచే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు బుధవారం జిఎం (సిపిపి) ఏ.మనోహర్ అధ్యక్షతన ఒక్క రోజు మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగం లో ఉన్న పోటీ ని తట్టుకుని భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి మరియు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా సింగరేణి సంస్థ ని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీ విరమణ పొందిన డైరెక్టర్ల మరియు జనరల్ మేనేజర్ల అనుభవాలు మరియు సలహాలు ఎంతో ముఖ్యం అని కావున కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) సి.వి.సూర్యనారాయణ సింగరేణి సంస్థలో గల భూగర్భ, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి, థర్మల్ మరియు సౌర విధ్యుత్ ఉత్పత్తి మరియు సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి సంస్థలో డైరక్టర్, జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరక్టర్లు సింగరేణి సంస్థ భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల స్థిరమైనలక్ష్య సాధన కొరకు, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి మరియు సంస్థ మనుగడకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఇతర రంగాలలో కూడా అడుగుపెట్టవలసిన ఆవశ్యకత గురించి డైరక్టర్లకు, అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్(ఈ&ఎం) ఎం.తిరుమల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరా రెడ్డి, రిటైర్డ్ డైరక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు, ఏ.భాస్కర్ రావు, వి.బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు, బి.సికె రెడ్డి, కే.గురవయ్య, కె.వి.సీతారామ రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సిపిపి, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.




## బాల్య వివాహాలపై అవగాహన పెంచాలి

### మదనాపురం ఎంపీడీవో ప్రసన్నకుమారి

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం) బాల్య వివాహాలపై ఆడపిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని మదనాపురం ఎంపీడీవో వి.ప్రసన్న కుమారి కోరారు. బుధవారం మదనాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు మగవారికి వివాహం జరిపితే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని చెప్పారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే సంబంధిత అధికారుల సహాయంతో నిలుపుదల చేయాలని కోరారు. మండల, జిల్లా బాలల రక్షణ కమిటీలతో సమన్వయం చేసుకొని బాలలపై ఎలాంటి ఉల్లంఘన జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100కు సమాచారం అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వ్యతిరేక పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి మండలంలోని గోపన్ పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కొత్తపల్లి గ్రామంలో అంగన్వాడి, ఆయాలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి బాల్య వివాహాల నిరోధానికి తీసుకునే చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధక పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ తిరుపతయ్య, కంప్యూటర్ ఆపరేటర్ సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు రవి ప్రకాష్, ప్రవీణ్ కుమార్, రమేష్ బాబు, చంద్రశేఖర్, అక్షిత, జ్యోతి, విక్రమ్ గౌడ్, సౌమ్యశ్రీ, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, భరత్ కుమార్, చంద్రకళ, అనిల్ కుమార్, మురళీధర్, రామకృష్ణ, గీత, నాగమణి తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టాలి





### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం):** వరి పంటలు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి హైదరాబాద్ నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాల వారిగా కలెక్టర్లు వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వరి ధాన్యం తరలింపునకు సరిపడినన్ని లారీలను సమకూర్చుకోవాలని వివరించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, ముగించాలని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సకాలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు వరి సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వరి పంట కోతకు స్పందించిన వివరాలపై అధికారులతో చర్చించారు. త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. ఎక్కడా కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా వరి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిన కేంద్రాల్లో మళ్ళీ ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. ఎక్కడా కూడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని అన్నారు. టార్పలిన్‌లు, గన్ని సంచులు సరిపడిన్నని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు సరిపడినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లారీలు, కూలీల కొరత తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజరు సుధాకర్, డిఆర్డివో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అరాచక పాలనతో రాష్ట్రం అధోగతి



### కేసీఆర్‌ది ప్రజా పాలన.. రేవంత్ రెడ్డిది విధ్వంసక పాలన

### రహ్మత్ నగర్ డివిజన్‌లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రచారం



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం)** కాంగ్రెస్ అరాచక పాలనతో రాష్ట్రం అధోగతి పట్టిందని, కేసీఆర్ ది ప్రజా పాలన.. రేవంత్ రెడ్డి విధ్వంసక పాలన అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని రహమత్ నగర్ డివిజన్ లో మాగంటి సునీత గెలుపు కోసం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అండగా నిలిచిన మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీతను ఆదరించి ఆశీర్వదించాలని జూబ్లిహిల్స్ ప్రజలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు. రహ్మత్ నగర్ డివిజన్ లో హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వనపర్తి నాయకులతో కలసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కులేదని ఘాటుగా విమర్శించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానకరంగా మాట్లాడిన మంత్రులు మహిళలకు క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లిహిల్స్ తో పాటు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసిన కెసిఆర్ బలపరిచిన సునితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్ల వ్యతిరేక బీజేపీని గద్దె దింపాలి

### 18న జరిగే రాష్ట్ర బంద్‌కు టీజేఎస్ సంపూర్ణ మద్దతు

### టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ. ఖాదర్ పాష



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బిజెపిని గద్దె దింపాలని, ఈనెల 18న జరిగే 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు టీజేఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎంఏ. ఖాదర్ షాష చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన బిసి ఐక్య కార్యాచరణ కమిటీ 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపు నిచ్చిందన్నారు. ఈ బంద్ కు టీజేఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని ఆయన చెప్పారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని, దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని ఆయన అన్నారు

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 16 అక్టోబర్ 2025




## చారిత్రక కట్టడాలకు నిలయం రాజన్న ఆలయం

**సిమెంట్ కట్టడాలతో చరిత్రకు భంగం**

**రాతి కట్టడాలతో పునర్నిర్మాణం చేపట్టాలి**

**ప్రిన్సిపాల్ సెక్రటరీకి బిఆర్ఎస్ నేతల వినతి**

**వేములవాడ, అక్టోబర్ 15 (నినాదం):** తెలంగాణలోనే అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న రాజన్న ఆలయం చారిత్రిక కట్టడాలకు నిలయమని, అలాంటి ఆలయ పునర్నిర్మాణం సిమెంట్, పిల్లర్లతో కట్టడం వలన వందల ఏళ్ల నాటి చరిత్రకు భంగం కలుగుతుందని బిఆర్ఎస్ నేతలు అన్నారు. రాజన్న ఆలయ పునర్నిర్మాణం రాతి కట్టడాలతో చేపట్టాలని కోరుతూ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో కృష్ణ శిలలు, నల్ల రాతి కట్టడాలు వాడాలని, ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొని భక్తి భావం పెంపొందుతుందన్నారు. ఇటీవల మీడియాలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటు, కాంక్రీట్ తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారని, దీనివల్ల ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారవుతారని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దృష్టిలో ఉంచుకుని ఆలయ పునర్నిర్మాణం రాతితోనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.



## మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం అవుతున్నాయి

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం):** నేటి సమాజంలో మాదక ద్రవ్యాల తీసుకుంటూ వారి జీవితాలను నాశనం చేస్తున్నాయని, ప్రజలకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన మెప్మా ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ముగ్గులు వేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల చాలా మంది జీవితాలు నాశనమయ్యాయని ఆయన అన్నారు. ఈ చెడు ప్రభావాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేయాలని, మనం మాదకద్రవ్య రహిత పట్టణంగా జమ్మికుంటను సాధించాలన్నారు. మాదకద్రవ్య వ్యసనం బానిస, వ్యక్తి, కుటుంబం మరియు సమాజంలోని పెద్ద వర్గంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని మరియు ఇది తీవ్రమైన ఆందోళన కలిగించే విషయంగా మారిందని ఆయన అన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించడానికి మనం ప్రతిజ్ఞ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.డి. ఎం.సి. మల్లీశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, సి.ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.




## బీఆర్ గవాయిపై దాడిని ఖండించిన దళిత జేఏసీ

**ప్రముఖ సీనియర్ న్యాయవాది కొరివి వేణుగోపాల్**

**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** సుప్రీం కోర్టు జస్టిస్ బిఆర్ గవాయిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రముఖ సీనియర్ న్యాయవాది కొరివి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. బుదవార సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై దాడి పట్ల దళిత జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఖజురహో దేవాలయాల కేసు విచారణ సమయంలో ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి వాఖ్యలను కొందరు వ్యక్తులు వక్రీకరించారని ఆరోపించారు. దీనిపై ఆయన వివరణ కూడా ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఈ కేసుకు సంబంధించి రాకేష్ కిషోర్ అనే న్యాయవాధి ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసిరారని అన్నారు. ఇది ఆయనపై జరిగిన దాడి కాదని, రాజ్యాంగంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ దాడి జుడీషియల్, డెమోక్రసీ, దళితుల ఆత్మాభిమానంపై చేసిన దాడి అని అన్నారు. ఈ కేసు అయిన 20 రోజుల తరువాత దాడి జరిగిందని, కొన్ని శక్తులు ఇన్నిరోజులపాటు కుట్రపన్నాయని ఆరోపించారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిది ఏతప్పులేకున్నా, ఉన్నాట్లుగా చూపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎందుకంటే మరో నెలరోజుల్లో ఆయన పదవీ విరమణ పొందుతున్నందున ఈ చర్యకు పాల్పడినట్లు ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేకుల ఈ దాడిని తిప్పికొట్టి ఒక పక్క దళి వర్గాలు, మరో పక్క ప్రజాస్వామిక వాదులు, బడుగు బలహీన వర్గాలు అర్థం చేసుకొని ఈ బావజాలాన్ని తిప్పి కొట్టడానికి, అధర్మం, వహించాలని రాజ్యాంగం వర్ధిల్లాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ నిరసన దీక్షలో జేఏసీ నాయకులు నల్లాల కనకరాజు, బోయినిపల్లి చంద్రయ్య, కడపల విజయ్కుమార్, మరె రాజేందర్, గొర్రె రాజయ్య, సుతారి లచ్చన్న, గండి రాజేశ్వర్, ఉరుమల్ల విశ్వం, బాబుల్ వర్మ, సొల్లు బాబు, శుక్రుద్దీన్, గంటల రేణుక, మార్వాడి సుదర్శన్, మేడి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త కుట్ర

**ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది**

**దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ**

**డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్,నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్**



**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్,అని ఆర్ఎస్ రత్నాకర్ మాల మహానాడుజాతీయ అధ్యక్షులు అన్నారు. బుధవారం రోజున హెూటల్ తారక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రత్నాకర్ మాట్లాడుతూ, దేశంలో అందరికన్నా ముందుగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం చేయడం, దాన్ని కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ ఫాలో అవ్వడం, దేనికి నిదర్శనం. రాహుల్ గాంధీకి ఇదంతా తెలిసే జరుగుతా ఉందా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే రేవంత్ రెడ్డి, ఈ యొక్క సామాజిక న్యాయం ఎస్సీలకు రిజర్వేషన్ పేరుతో పడేసే కేవలం ఎంగిలి మెతుకుల్లోనేనా? ఈ దేశ సంపద, ముఖ్యమంత్రి పదవి,మంత్రి పదవులు ఈ దేశ పరిశ్రమలు జడ్జెస్ నియామకాలు, పరిశ్రమల్లో అక్కర్లేదా రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి అన్నారు.నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు. ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, చంద్రబాబు మాల సామాజిక వర్గం పై ప్రగతించుకుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై తనకు ఏ విధమైన ఈర్ష ద్వేషాలు ఉన్నాయో చేసి చూపించాడు, మాలల హెూల్సేల్ మేనమామ, మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి,అన్నారు. రిజర్వేషన్ల బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బల్లెం లక్ష్మణ్, కామన్ ప్రభాకర్ రావు, మిరియాల బాలశౌరి కొప్పుల ప్రేమ్ బాబు నెల్లి సూరిబాబు, కామా ప్రభాకర్ కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## నాకా చౌరస్తాలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలి

**బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్**

**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** కరీంనగర్ పట్టణంలోని నాకా చౌరస్తాలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కోరారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, పత్రిక ప్రకటన విడుదల చేశారు. భారత పదకొండవ రాష్ట్రపతి గా పనిచేసిన అబ్దుల్ కలాం అంతకుముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.1998 లో భారత దేశ పొక్రాన్.2, అను పరీక్షల్లో కీలకమైన సంస్థగత , సాంకేతిక లో అబ్దుల్ కలాం కీలక పాత్ర పోషించారన్నారు. అందుకే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. అబ్దుల్ కలాం భావితరాలకు గుర్తుండిపోయేలా ఆయన విగ్రహాన్ని కరీంనగర్లో ఏర్పాటు చేయాలని అధికారులకు , ప్రజా ప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## ఇంటర్నేషనల్ రేడియోలజీతో చికిత్సలు సులభతరం

**పెద్ద శాస్త్ర చికిత్స లేకుండానే అనేక క్లిష్ట వ్యాధులకు సమర్థవంతంగా చికిత్సలు**

**డాక్టర్ శ్రీ హరీష్ వంకాయలపాటి, కాన్సల్టెంట్ ఇంటర్నేషనల్ రేడియాలజిస్ట్ సోమాజిగూడ, హైదరాబాద్**



**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** ఆధునిక వైద్యరంగంలో ఇంటర్వేన్షనల్ రేడియాలజీ ద్వారా చికిత్స విధానం ఒక మౌన విప్లవమని, సులభమైన వైద్యం అని కాన్సలటెంట్ ఇంటర్వేన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రీ హరీష్ వంకాయలపాటి అన్నారు.కరీంనగర్ నగరంలోని యశోద హాస్పిటల్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశం సోమాజిగూడ హైదరాబాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికత ద్వారా ఇంటర్వేన్షనల్ రేడియాలజీ తో రోగులకు, వైద్యులు అతి చిన్న రంధ్రాల ద్వారా శరీరంలోని రక్తనాళాలలో ప్రత్యేక పరికరాలు ప్రవేశపెట్టి పెద్ద శాస్త్ర చికిత్స లేకుండానే అనేక క్లిష్ట వ్యాధులకు సమర్థవంతంగా చికిత్స చేయవచ్చునన్నారు. ఇది నేడు అవయవ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎండో వాస్కులర్ చికిత్సల ద్వారా పెద్ద శాస్త్ర చికిత్స అవసరం లేకుండా తక్కువ నొప్పితో మెరుగైన వైద్యం ద్వారా దీర్ఘకాలిక ఫలితాలను పొందవచ్చు అన్నారు. సరైన ఇమేజ్ గైడెన్స్ తో చిన్న రంధ్రం ద్వారా ఖచ్చితమైన చికిత్స తో వేగంగా రోగి కోలుకునే విధానం అన్నారు.ఈ తరహా చికిత్సలు రోగుల కోసం సురక్షితమైన వని తెలిపారు. భవిష్యత్తు వైద్యరంగం ఇలాంటి మినిమల్ ఇన్వేసిస్ టెక్నిక్ లపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఇంటర్వేన్షనల్ రేడియాలజీ టెక్నాలజీ నిపుణత కరుణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉందన్నారు. ఇది ఆధునిక వైద్య రంగాన్ని మాత్రమే కాకుండా రోగుల జీవన ప్రమాణాలను కూడా మార్చుతుందన్నారు. మెదడు అలర్జీ, బలహీనతలకు రక్తనాళాల ద్వారా సూక్ష్మ కథేటర్లు ప్రవేశపెట్టి బలహీన ప్రదేశాన్ని మూసివేసి రక్తస్రావం లేదా స్ట్రోక్ ను నివారించచ్చని తెలిపారు. ఇలాగే మానవుని శరీరంలో అన్ని అవయవాలకు పెద్ద శాస్త్రచికిత్స లు లేకుండా చిన్న రంధ్రం ద్వారా చికిత్సలు చేయవచ్చు అని తెలిపారు. లెగ్ బ్లాకెజీలు,కిడ్నీ రక్తనాళా బ్లాక్ లు, ఈ విధానంతో తొలగించవచ్చు అన్నారు. క్యాన్సర్ కు సంబంధించిన లివర్, ఇతర అవయవాల లో ట్యూమర్లు ను రేడియో బిట్స్ ద్వారా ధ్వంసం చేయవచ్చు కాలేయం జీర్ణాశయ వ్యవస్థలో కూడా ఈ విధానంతో చికిత్స అందించవచ్చు అత్యవసర ప్రమాద పరిస్థితుల్లో అంతర్గత రక్తస్రావం అరికట్టవచ్చని తెలిపారు. ఎముకలు పగుళ్లలో సిమెంట్ ఇంజక్షన్ ద్వారా చికిత్స చేయవచ్చును ఛాతి సంబంధిత చికిత్సలు లంగ్ ట్యూమర్లు, ప్యూరల్ ఎఫ్యూషన్,బ్రాంకియల్ బ్లీడింగ్ నివారించవచ్చు అన్నారు. దారనాత్మక విధానాలతో కచ్చితత్వమైన వైద్యాన్ని ఇంటర్వేన్షనల్ రేడియాలజీ అయ్యర్ ద్వారా అందించవచ్చు అని తెలిపారు. ఈ ఆధునిక వైద్య చికిత్స విధానాలను యశోద ఆసుపత్రి లో అందుబాటులో ఉన్నదని తెలిపారు. ఇప్పటికీ చాలామంది రోగులకు ఈ విధమైన చికిత్సలు అందించి మంచి ఫలితాలను పొందడం జరిగిందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశం లో కరీంనగర్ యశోద ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ ఉత్పత్తులతో దీపావళి జరుపుకోవాలి

**ఈనెల 17, 18 తేదీల్లో క్యాంపస్ ఏకో బజార్**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.ఉమా**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం)** నేటి అనిశ్చిత వాతావరణం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థల దృశ్య ప్రధాని నరేంద్ర మోడీ పర్యావరణహిత, భారతీయ సాంప్రదాయ ఉత్పత్తులతో దీపావళి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే.ఉమా తెలిపారు. బుధవారం వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్యాంపస్ లో 'క్యాంపస్ ఎకో బజార్' ను ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అడవుల, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ వారు వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'క్యాంపస్ ఎకో బజార్' ను నిర్వహించుటకు అనుమతి ఇచ్చారని తెలిపారు. ప్రకృతి హితమైన జీవనశైలిని వనపర్తి ప్రజలు అవలంబించాలని, కళాశాల విద్యార్థులను ప్రకృతి ఉత్పత్తులను ప్రోత్సహించే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా, మార్కెట్ పై అవగాహన నైపుణ్యం కల్పిస్తూ లోకల్ ఉత్పత్తులను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పర్యావరణహితమైన ఉత్పత్తులకు ఈనెల 17,18 తేదీల్లో కళాశాల విద్యార్థులతో పాటు వనపర్తి జిల్లా మెప్మా, మహిళా సంఘాలు, డిఆర్డిఓ మహిళా సంఘాలు స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. వరిగడ్డి, మొక్కజొన్న పిండి, అరేకా పామ్, బొంగు వస్తువులతో తయారైన ప్లేట్లు, కప్పులు, టీ కప్పులు, సీడ్ పెన్నులు, సీదు పెన్సిళ్లు, సహజంగా కంపోస్ట్ ఎరువును చేసే చెత్త బ్యాగులు, చెక్క స్పూన్లు, ఆరోమా బర్నర్లు, రూమ్ ఫ్రేషనర్లు, ఇస్తరాకులు తో బఫే ప్లేట్లు, పేపర్ బ్యాగులు, పేపర్ టేపులు, వస్త్రం బ్యాగులు, తృణధాన్యాలతో ఆహార పదార్థాలు ఈ ఉత్పత్తులన్నీ ప్రదర్శనలో ఉంటాయని తెలిపారు. ఉత్సాహం ఉన్నవారు ఈ ప్రదర్శనను తిలకించి వారికి నచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చని ఆమె సూచించారు.

## సబ్సిడిలో వ్యవసాయ పరికరాలు, రైతులు సద్వినియోగం చేసుకోండి

**మండల వ్యవసాయ అధికారి పద్మ**

**భీమదేవరపల్లి అక్టోబర్ 15 (నినాదం):** వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా 2025 26 సంవత్సరానికి గాను మండలానికి వ్యవసాయ పరికరాలు కేటాయించినట్లు మండల వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. ఆసక్తిగల రైతులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రోటవేటర్లు, 7, చేతి పంపులు 143, తైవాన్ పంపులు 29, కల్టివేటర్స్ 10, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 1, పవర్ బ్రీడర్ 1, బ్రష్ కట్టర్2 పవర్ టిల్లర్ 1, గడ్డి కట్టల చుట్టే యంత్రాలు 2 భీమదేవరపల్లి మండలానికి కేటాయించినట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆయా క్లస్టర్ లోని వ్యవసాయ విస్తరణ అధికారులకు పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు అప్లికేషన్ ఫామ్ తో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



## జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ ప్రచార కోర్డినేటర్ మైనారిటీ చైర్మన్ తాజోద్దీన



**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో కోర్డినేటర్ గా ప్రచారనికి హై కమండ్ నాపై బాధ్యతగా 103 వ డివిజన్ బోరబండ కు నియమించడం జరిగింది మైనారిటీ జిల్లా చైర్మన్ తాజోద్దీన్ నియామకం జరిగింది.ఈ సందర్భంగా తాజోద్దీన్ మాట్లాడుతూ, జాతీయ మైనారిటీ చైర్మన్, రాష్ట్ర చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ అభ్యర్థి గెలుపు కొరకు పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ మైనారిటీ నేషనల్ చైర్మన్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఆదేశాను సారం కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ నేషనల్ కోర్డనేటర్ తెలంగాణ ఇంచార్జ్ షేకిల్ నవాజ్ నియమించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నీ ఏడు డివిజన్స్ గా విభజించినారు ఇందులో భాగంగా ఒక డివిజన్ నెంబర్ 103 వ బోరబండ నాయకులతో ప్రచారం చేసే విధంగా ముస్లిం మైనారిటీ లు అధికంగా ఉన్న డివిజన్స్ కు నాకు అక్కడి స్థానిక ముస్లింస్ నాయకుల కోర్డినేటర్ ఒబ్జర్వర్ గా ప్రచారం బాధ్యత నాకు అప్పగిచడం జరిగింది నన్ను నమ్మి నాకు జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ ప్రచార బాధ్యత కోర్డనేటర్ %ఒ% ఒబ్జర్వర్ నియమించినదుకు ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఇంచార్జ్ షేకిల్ నవాజ్ టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ అన్న గార్ల పేరు నిలుచే విధంగా ప్రచారం చేసి నాకు బాధ్యత అప్పగించిన డివిజన్లో మెజారిటీ వచ్చేవిధంగా కృషి చేస్తానని అన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**మహాముత్తారం, అక్టోబర్ 15(నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పరామర్శించారు. మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన బుర్ర చిన్న నర్సయ్య తల్లి లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు. అలాగే మీనాజీపేట గ్రామానికి చెందిన మీసాల



బాణయ్య దశదిన కర్మ కార్యక్రమానికి హజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్, మాజీ సర్పంచ్ ముత్యాల రాజు, ప్రధాన కార్యదర్శి డా. రఫీ, ఉపాధ్యక్షులు లింగమళ్ళ సదువలి రావు, రాజయ్య బీజేపీ నాయకులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు గొర్రెల కాపరి మృతి

**మహాదేవపూర్ అక్టోబర్ 15, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎనకపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహాదేవపూర్ రెండవ ఎస్సై సాయి శశాంక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎనకపల్లి గ్రామానికి చెందిన ముద్దం ఓదెలు ఈనెల 13న గొర్రెలను గ్రామ శివారు ప్రాంతంలోని పెద్దవాగు వైపు మేపటానికి వెళ్ళి అక్కడ మద్యం సేవించి తోటి గొర్రెల కాపరులతో ఇంటికి వెళ్తానని చెప్పి బయలుదేరి వెళ్లాడని, సాయంత్రమైనా ఇంటికి రాకపోవటంతో మృతుడి గురించి వెతకగా బుధవారం పెద్దవాగు లో మృతి చెంది గ్రామస్తులకు కనిపించడాని వివరించారు. తాగిన మైకంలో పెద్దవాగు దాటుతూ ప్రమాదవశాత్తు వాగులో మునిగి చనిపోయాడని మృతుడి తల్లి గట్టక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు.



## 18న బీసీ సంఘాల బంద్ పిలుపు

**జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్**

**కరీంనగర్, అక్టోబర్ 15(నినాదం):** బీసీలకు 42శాంతం. రిజర్వేషన్లు సాధించుట కొరకు జాతీయ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ను విజయవంతం చేయాలని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాల, నాయకులు పార్టీలకతీతంగా బీసీ నాయకుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్ మాట్లాడుతూ, బిసి ల రిజర్వేషన్ లు 42శాంతం సాధించుట కొరకు, జాతీయ సంఘం పిలుపు మేరకు పార్టీ లకు అతితంగా కలసి వచ్చి బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, ఎన్నం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
16 అక్టోబర్ 2025


## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**మిర్యాలగూడ అక్టోబర్ 15(నినాదం):** ఎంసీపీఐయు, ఆర్ఎంపీఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాయింట్ కేంద్ర కమిటీ సమావేశాలు మహారాష్ట్ర థానే జిల్లా బివాడీ తాలూకా గణేష్ పురిలో జరిగిన సందర్భంగా ఈ నెల 15న దేశవ్యాప్తంగా సామాజిక వివక్ష తకు లింగ వివక్షతకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపులో భాగంగా నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో బుధవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు కేంద్ర కమిటి సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు బలపడుతున్న ఫాసిస్టు మనువాదం వలనే సామాజిక అణిచివేత తీవ్రంగా మారుతుందన్నారని దానిలో భాగమే సుప్రీంకోర్టు సిజేఐ బిఆర్.గవాయ్ పై బూటు తో దాడి, హర్యానాలో దళిత ఐపిఎస్ అధికారిపై సామాజిక వివక్షత కారణంగా చేసుకొన్న ఆత్మహత్య, ఆంధ్రప్రదేశ్ లో సబ్ ఇన్స్పెక్టర్ విష్ణుమూర్తి ఆత్మహత్య, ఒరిస్సాలో దళిత మహిళ సజీవ దహనం, విలేజి అభివృద్ధి కమిటీల పేరుతో తెలంగాణలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సామాజిక బహిష్కరణలు, దాడులు, పరువు హత్యల పరంపర సాగుతుందని ఈ కల్చర్ను కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ నియంత్రణలోని బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తున్న తీరుకు వ్యతిరేకంగా సామాజిక అణిచివేత, లైంగిక దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఉద్యమించాలన్నారు కార్యక్రమంలో కిరణ్, భరత్, జ్యోతి, కమలమ్మ, లాలు, మచ్చ సైదులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బీసీ ఉద్యమానికి సిద్ధం కావాలి



**మిర్యాలగూడ అక్టోబర్ 15( నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై విద్యార్థులు ఉద్యమానికి సిద్ధం కావాలని మిర్యాలగూడలో డిగ్రీ కాలేజ్ విద్యార్థులతో సమావేశమైన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా అణిచివేస్తూ ఉన్నాయి స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే వరకు విద్యార్థి లోకం ముందుండి ఉద్యమం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలను విద్యా ఉద్యోగ రాజకీయ రంగం లో పూర్తిగా అన్నివేస్తుందని ఆయన అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తరహాలోనే బీసీల ఉద్యమం ఉండబోతుందని ఆయన అన్నారు ఉద్యమానికి విద్యార్థి లోకం పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో.. జక్కా నాగేశ్వరరావు, ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, శంకర్, నవీన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు

**మహదేవపూర్ అక్టోబర్ 15, (నినాదం):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. బుధవారం మహదేవపూర్ మండల కేంద్రంలో పాడి పశువుల కు గాలికుంటు వ్యాధి టీకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నెల రోజులపాటు పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా టీకాలు వేసేందుకు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించిందని ఆయన తెలిపారు. ప్రతి రైతు తన పాడిపశువును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఈ టీకా ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులందరూ తమ పశువులకు ఈ టీకాను వేయించి పశువుల ఆరోగ్యానికి దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పశు ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని పశువుల ఉత్పత్తి సామర్థ్యం పెంచడం రైతుల సంక్షేమం కోసం ఇలాంటి తీగ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ పశు వైద్యాధికారి రాజబాబు గౌడ్, గోపాల మిత్రలు, మైత్రి, పశు వైద్య శాఖ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలి

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి

### వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన





**చేవెళ్ల అక్టోబర్ 15 (నినాదం):** విద్యార్థి దశ నుంచి లక్ష్యాలను ఎంచుకొని, దాని సాధన కోసం కృషి చేస్తే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవచ్చు అని వెల్స్పన్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ సురేఖ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లొ పిసిటి సహకారంతో వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ,పరిశుభ్రత వహించి పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండవచ్చని అన్నారు. అనంతరం జడ్పిహెచ్ఎస్ ఊరేళ్ళ కమ్మెట స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, విద్యార్థి దశ నుంచి,తమ లక్ష్యాలను ఎంచుకొని వాటి కోసం నిరంతరం సాధన చేస్తే లక్ష్యాలను చేరుకోవచ్చు అని అన్నారు. 200 మంది బాలికలు కెరిర్ గైడెన్స్ తెలపగా, 150 అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ళ కమ్మెట స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇలియాజ్, జితేంద్. వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పీసీటి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు సిద్ధం

**మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు**

**8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం**

**ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 15(నినాదం):** స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానా కాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు.గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాలు సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్నిబ్యాగులు, వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేర శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురు చూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు 48 నుంచి 72 గంటలలోగా రైతుల ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానేప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లా గన్ని బ్యాగులు, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. 2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్న రకం, 40 లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు.వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 5 వ్యవసాయ మార్కెట్ యార్డుల వద్ద డ్రైయర్ లను ఏర్పాటు చేయాలని, అందుబాటులో ఉన్న మ్యానువల్ ప్యాడీ క్లీనర్లను కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. టార్పాలిన్ కవర్లు ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న గ్రామ పరిపాలన అధికారులకు కొనుగోలు కేంద్రాల వద్ద విధులు కేటాయించాలని, దీనికి సంబంధించి ప్రోసిడింగ్స్ జారీ చేయాలని, గ్రామ పాలన అధికారుల ద్వారానే రిపోర్ట్ సేకరణ ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులను ముందస్తుగానే అందుబాటులో ఉంచాలని, 10 లక్షల గన్ని బ్యాగుల అదనపు కేటాయింపుల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని, రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందు బాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా వరిధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (నినాదం):** గత రెండు సీజన్ల మాదిరిగానే ఖరీఫ్ 2025-26 సీజన్లో కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లతో కలిసి హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్‌తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల వారిగా కలెక్టర్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు, త్రాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.వరి ధాన్యం తరలింపునకు సరిపడ లారీలను సమకూర్చుకోవాలని వివరించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి ముగించాలని చెప్పారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సకాలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వరి సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అక్టోబర్ చివరి వారంలో పంటలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని ఆలోగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపుగా 400 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడా కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా వరి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని,అందుకు తగ్గట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గతంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిన కేంద్రాల్లో మళ్ళీ ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. ఎక్కడా కూడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని అన్నారు. టార్పలిన్ లు, గన్ని సంచులు సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. లారీలు, కూలీల కొరత తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్లు రంజిత్ రెడ్డి, శ్రావ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, డి ఆర్ డి ఓ పిడి ఉమాదేవి, డిసిఓ రాణి, డిటిఓ మానస, వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను..

# జయప్రదం చేయండి

**యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్**




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లోని ఐటిఐ కళాశాలలో యుఎస్ఎఫ్ఐ ప్రథమ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర మహాసభలు 2025 అక్టోబర్ 25,26,27 తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రం ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపకల్పన చేయబోతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థ మొత్తం దృష్టి పట్టిస్తుందని అన్నారు. స్కాలర్షిప్ విడుదల చేస్తామని హామీలు ఇవ్వడం తర్వాత పెండింగ్ పెట్టడం వంటి బుద్ధులు మానుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం కేంద్రం బడ్జెట్లో 20%, రాష్ట్ర బడ్జెట్లో 30% స్థూల జాతి ఉత్పత్తుల 6% నిధులు కేటాయించాలని ఉన్నప్పటికీ దీని అమలు చేయడంలో పూర్తిగా విరుద్ధంగా పరిపాలన కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు విద్య కార్పోరేటీకరణ, ప్రయివేటీకరణ పై వేగవతంగా పాలకులు వాటిని ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలను ఈ మహాసభలలో చర్చిస్తామని, అదేవిధంగా రాబోయే రోజులలో విద్యారంగ సమస్యలపై ఏ విధంగా పోరాడాలనే దానిపై ఒక రూపకల్పన కూడా ఈ మహాసభల ద్వారా విద్యార్థులకు తెలియజేస్తామని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తుందని వాటిని పూర్తిస్థాయిలో తిప్పి కొట్టి పేద, మధ్యతరగతి విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను పూర్తిస్థాయిలో రాష్ట్రప్రభుత్వం అందించే వరకు పెద్ద ఎత్తున ఆందోళనగా నిర్వహిస్తామని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఎనిమిది వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభు త్వాన్ని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరిని ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, నాయకులు రవి, కిరణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు..

## దాతల సహాయం అభినందనీయం



**మిర్యాలగూడ అక్టోబర్ 15( నినాదం):** ప్రాథమిక పాఠశాల ఉట్లపల్లి లో ఇటీవల పదోన్నతి పై వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు %ంఎ%.సలీమ ప్రభుత్వ పాఠశాలకు 20వేల విలువైన టీవీ ను బహుకరించడం జరిగింది విద్యార్థులకు సులభంగా బోధించడానికి డిజిటల్ తరగతి మాదిరిగా తరగతి గదులను మార్చవలసిన సమయంలో స్వంత ఖర్చులతో సమకూర్చడం జరిగింది మండల విద్యాధికారి లావూరి బాలు ఎంపీపీ ఎస్ ఉట్లపల్లి పాఠశాలను సందర్శించి ప్రారంభం చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సాయ సహకారాలు అందిస్తే పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించొచ్చని ఆయన తెలిపారు.

## పెండింగ్ బకాయిలు చెల్లించాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు భారీ ధర్నా





**చేవెళ్ళ అక్టోబర్ 15(నినాదం):** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరు చరణ్ గౌడ్ అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యుడు మాల చందు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్పులు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు బలవంతపు వసూళ్లు చేస్తున్నాయన్నారు. అయినా సర్కారు స్పందించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. దీంతో ప్రైవేట్ యాజమాన్యాల నుంచి సర్టిఫికెట్లు పొందలేకపై చదువులకు వెళ్లలేక పోతున్నారని తెలిపారు. బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు, యశ్వంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఇర్ఫాన్,శ్రీశైలం,మనీ,విష్ణు,రిషి గౌడ్,వేణు, శివ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

